హైదరాబాద్ వార్త

కెపిహెచ్‌బిలో అడ్డగోలుగా స్పా సెంటర్లు

-మసాజ్ పేరుతో గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం

-అమ్మాయిలతో మసాజ్ చేయిస్తూ యువతను చెడగొడుతున్న వైనం

-మచ్చుకైనా కనిపించని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్

కెపిహెచ్‌బి కాలనీ, జూలై 30, ప్రభాతవార్త

ఆధునిక పోకడలకు అలవాటుపడ్డ యువతకు చెడు అలవాట్లను అంటగట్టి వారు పెడ ద్రోవ పట్టే విధంగా చేసేందుకు ఇటీవల కాలంలో స్పా పేరుతో ఎక్కడపడితే అక్కడ మసాజ్ సెంటర్లు విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న నిర్వాహకులు యువత బలహీనతలను ఆసరాగా చేసుకుని వారికి అమ్మాయిలను ఎరవేస్తూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేనప్పటికీ పోలీసుల సహకారంతో విచ్చలవిడిగా స్పా సెంటర్లను ఏర్పాటు చేస్తూ మసాజ్ ముసుగులో దర్జాగా వ్యభిచారం నిర్వహిస్తున్నారు. ఒక్క కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే వందల సంఖ్యలో స్పా సెంటర్లు ఉన్నాయంటే మసాజ్ సెంటర్లకు యువత ఎంతమేర ఆకర్షితులవుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రధానంగా కేపీహెచ్బీ కాలనీ, గోకుల్ ప్లాట్స్ తదితర ప్రాంతాలలో గత కొన్ని సంవత్సరాల నుండి గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న మసాజ్ సెంటర్‌లపై పోలీసులు సరైన నిఘా పెట్టకపోవడంతో పదుల సంఖ్యలో ఉన్న సెంటర్లు ప్రస్తుత పరిస్థితుల్లో అధిక సంఖ్యకు చేరుకున్నాయి. కెపిహెచ్బి కాలనీలోని ప్రధాన సెంటర్ల వద్ద, కొన్ని అపార్ట్‌మెంట్‌లలో మసాజ్ సెంటర్ల నిర్వహణ కొనసాగుతోంది. పోలీసులు అప్పుడప్పుడు దాడులు చేసి ఒకటి రెండు కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్న తిరిగి నిర్వాహకులు మసాజ్ సెంటర్లను యదేచ్ఛగ నిర్వహించడం పరిపాటిగా మారిపోయింది. పెద్ద మొత్తంలో డబ్బులను ఆశ చూపుతున్న నిర్వాకులు బయటి నుండి అమ్మాయిలను తీసుకు వచ్చి మసాజ్ పేరుతో వ్యభిచారం రొంపిలో దింపుతున్నారు. దీంతో స్పా సెంటర్లకు ఆకర్షితులైన యువత గలీజ్ వ్యసనాలకు బానిసవుతున్నారు.

పోలీసుల సహకారంతోనే కొన్ని చోట్ల స్పా సెంటర్ల నిర్వహణ...

కెపిహెచ్బి కాలనీ ప్రాంతంలో కొన్నిచోట్ల గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్న మసాజ్ సెంటర్ల వెనక కిందిస్థాయి పోలీసు సిబ్బంది సహకారం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. కొంతమంది పోలీసులు పలు సెంటర్లకు సహకారం అందిస్తూ లక్షలాది రూపాయలు నెలనెలా వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తోడ్పాటునందిస్తున్న కిందిస్థాయి సిబ్బందిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి స్పా సెంటర్ నిర్వహణను పూర్తిస్థాయిలో అరికట్టాలి.

దందాలను అరికట్టాల్సిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ జాడేది?

గత కొన్ని సంవత్సరాలుగా ఎక్కడపడితే అక్కడ స్పా పేరుతో మసాజ్ సెంటర్ల నిర్వహణ జరుగుతున్న వాటిని అరికట్టాల్సిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ కార్యకలాపాలు మచ్చుకైన కనిపించడం లేదు. అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి సారించాల్సిన యూనిట్ కార్యకలాపాలు స్థానికంగా కనిపించకపోవడంతో స్పా సెంటర్ల నిర్వహణ మూడు పూవులు ఆరుకాయలుగా కొనసాగుతోంది. సమాజంలో ఉన్న యువతను చెడు వ్యసనాలకు బానిస చేస్తు నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న స్పా మసాజ్ సెంటర్‌లపై ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రీల్స్ పిచ్చిలో డ్రైవింగ్

- ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం
- ఆటో, క్యాబ్, బైక్ ప్రతి వాహనదారుడిది ఇదే తంతు
- సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరమని హెచ్చరిస్తున్న పోలీసులు
- తొలి ఆరు నెలల్లోనే 29,178 సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసుల నమోదు



హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త: నగరంలో ట్రాఫిక్ సమస్య గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇంటి నుంచి బయలుదేరింది మొదలు గమ్యస్థానం చేరే వరకు ట్రాఫిక్ వలయంలో చిక్కుకొని ప్రతి వాహనదారుడు ప్రత్యక్ష నరకం చూస్తాడనే చెప్పాలి. ఇష్టారీతిన వాహనాలు నడుపుతూ కొందరు.. సెల్‌ఫోన్లలో రీల్స్ చూస్తూ మరి కొందరు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నారు. ట్రాఫిక్ కూడళ్ల వద్ద అయితే మరీ దారుణంగా మారింది పరిస్థితి. నిమిషం కూడా టైమ్ వెస్ట్ అవకూడదనే భావన కావొచ్చు ప్రతి వాహన దారుడు టూవీలర్ నుంచి మొదలుకొని కారు, ఆటో, బస్సు ఇలా ప్రతి ఒక్కరు రీల్స్ చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. అరకొరగా ఉన్న ట్రాఫిక్ సిబ్బంది సిగ్నల్స్ ఆపరేట్ చేయడానికే పరిమితమవుతున్నారు. ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్న సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ యంత్రాంగం ఉక్కుపాదం మోపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి..

కొందరు క్యాబ్, ఆటో డ్రైవర్ల నిర్లక్ష్యం ప్రయాణికుల ప్రాణాలమీదికొస్తోంది. నేటికాలంలో క్యాబ్, ఆటో, బైక్ తదితర వాహనాల బుకింగ్, చెల్లింపులు, ప్రయాణించే మార్గాల(గూగుల్ మ్యాప్స్) కోసం ఫోన్ వినియోగం తప్పనిసరి అయ్యింది. అలాగే ప్రయాణికులతో మాట్లాడేందుకు వాహనదారులు బ్లూటూత్ డివైజ్‌లను ఉపయోగిస్తున్నారు. అయితే దీన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. కార్లలో క్యాబిన్, ఆటోల్లో స్టీరింగ్, బైక్ హ్యాండిల్స్ మీద హోల్డర్స్ ఏర్పాటు చేసుకొని వాటికి ఫోన్లు బిగిస్తున్నారు. ఇంకేముంది ఒకవైపు వాహనం నడుపుతూనే మరోవైపు బ్లూటూత్ పరికరాలు చెవిలో పెట్టుకుని రీల్స్, క్రికెట్, సామాజిక మాధ్యమాలు, పాటలు వింటూ వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నారు. ఇలాంటి పరిణామాలపై ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్నా మార్పు రావడం లేదు. సెల్‌ఫోన్ చూస్తూ వాహనం నడపడం డ్రంకన్ డ్రైవ్‌తో సమానమని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

సెల్‌ఫోన్ వినియోగంతో ప్రమాదాలకు అస్కారం..

సెల్‌ఫోన్ వినియోగంతో తమతో పాటు ఇతర వాహనదారులకు ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంది. వాహనం నడుపుతున్న డ్రైవర్ దృష్టి మళ్లుతుంది. వెనక, ఇరువైపుల నుంచి వచ్చే వాహనాలను గమనించలేరు. హారన్ మోగించినా వినబడదు. ఫోన్ వినియోగిస్తూ ఒకే చేతితో డ్రైవింగ్ చేసినప్పుడు స్పీడ్ బ్రేకర్లు, ఎదురుగా ఏదైనా వస్తే నియంత్రణ కోల్పోతారు. కాల్స్ వచ్చినప్పుడు ఎవరు చేశారో అనే తొందరలో ఒంటి చేత్తో నడిపిస్తూ కిందపడిపోతుంటారు. స్క్రీన్ చూస్తూ డ్రైవింగ్ చేస్తున్నప్పుడు వాహనం అటుఇటుగా వెళ్తుంది. ప్రమాదాలకు అస్కారం ఎక్కువగా ఉంటుంది. కొద్దిపాటి కాలక్షేపం నిండు ప్రాణాలను బలితీసుకుంటుంది.

సెల్‌ఫోన్ డ్రైవింగ్ చలానాలు

సంవత్సరం	చలానాలు
2023	32,874
2024	38,058
2025	29,178

గ్రంథాలయంలో విలువైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

-హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

చిక్కడపల్లి, జూలై 30 ప్రభాతవార్త: గ్రంథాలయాలు అజ్ఞాన అంధకారాన్ని తొలగించే సన్మార్గం చూపే వైట్ హౌస్‌లు వంటివని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సిటీ సెంట్రల్ లైబ్రరీ లో వివిధ విభాగాలలో అన్ని రకాల విలువైన పుస్తకాలు, దినపత్రికలు రీడర్స్ కు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారుల ఆదేశించారు. బుధవారం చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. గ్రంథాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించి వచ్చిన పాఠకులతో గ్రంథాలయంలో ఉన్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున లైబ్రరీ వాలంటరీలను ఏర్పాటు చేసుకొని పలు విభాగాల్లో అందుబాటులో ఉంచాలని, అలాగే నియమించిన వారందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. పలు విభాగాల్లో సబ్జెక్టుల వారీగా పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, వీటి ఏర్పాటు వల్ల వచ్చే పాఠకులకు సులువుగా ఉంటుందని ఆమె సూచించారు. గ్రంథాలయాలు విద్యతోపాటు వ్యక్తిగత వృద్ధి, అలాగే సమాజాభివృద్ధికి ముఖ్యమైనవని అన్నారు. గ్రంథాలయంలోని చిల్డ్రన్స్ విభాగం, మహిళా విభాగం, జ్ఞాన జ్యోతి రీడింగ్ హాల్ (అంధులు), పాఠ్యపుస్తకాల విభాగం, పాత దినపత్రికల విభాగం, సమావేశపు హాల్ లను ఆమె పరిశీలించారు. లైబ్రరీలో నిరంతరం విద్యుత్ తో పాటు త్రాగునీరు అలాగే వెలుతురు ఉండేలా చూడాలని సూచించారు. ఈ గ్రంథాలయంలో వచ్చే పాఠకుల కోసం ఉన్నత విద్య, పోటీపరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, యుపిఎస్‌సి, టిజిపిఎస్‌సి, ఈసెట్, నీట్ తదితర కోర్సులకు సంబంధించి విలువైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిదంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే విధంగా సంసిద్ధులై ఉండాలన్నారు. గ్రంథాలయాలు కేవలం పుస్తకాల రిపోజిటరీ మాత్రమే కాదని, సమాజంలోని అజ్ఞాన అంధకారాన్ని తొలగించే సన్మార్గం చూపే వైట్ హౌస్ లని అన్నారు. గ్రంథాలయంలో రోజుకు 1500 పైగా లీడర్స్ వస్తున్నందున అన్ని సదుపాయాలు కల్పించాలని ముఖ్యంగా వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే వచ్చే రీడర్స్ కు మధ్యాహ్న సమయంలో భోజనం ఏర్పాట్ల గురించి సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. తదుపరి కార్యదర్శి తో గ్రంథాలయంలోని క్యాడర్ స్ట్రెంత్, భవనం స్థితిగతులు, నిధుల మంజూరు, పరిపాలన శాంక్షన్‌లు తదితర అంశాలపై ఆమె సమీక్షించి పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కదిరవన్ పలని, గ్రంథాలయ కార్యదర్శి పద్మజ, తహసిల్దార్ రాణా ప్రతాప్ సింగ్, లైబ్రేరియన్ బొల్లం మహేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా ఉదయం వేళల్లో కూడా రూ.5లకే అల్పాహారం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

గ్రంథాలయంలో 2012 'వార్త' తెలుగు జాతీయ దినపత్రికలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, చిత్రంలో గ్రంథాలయం కార్యదర్శి పి.పద్మజ తదితరులు

'ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం' పటిష్టంగా అమలు చేయాలి

-జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్

-కూకట్‌పల్లి, ఖైరతాబాద్ జోన్లలో ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్,జూలై 30,ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాదును ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దేందుకు వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలనీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ క్షేత్ర అధికారులు, పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణ కోసం జీహెచ్ఎంసీ చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమ అమలును కమిషనర్ కర్ణన్ బుధవారం ఉదయం కూకట్‌పల్లి, ఖైరతాబాద్ జోన్లలో జోనల్ కమిషనర్లు అపూర్వ్ చౌహాన్, అనురాగ్ జయంతి లతో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు.మొదటగా కూకట్ పల్లి జోన్‌లో ప్రధానంగా మున్సిపల్ వ్యర్థాల సకాలంలో తొలగింపు, దోమల నివారణ స్ప్రేలు (ఫాగింగ్, యాంటీ లార్వా), పార్కులు, కాలనీలు, నీరు నిలిచే ప్రదేశాల్లో పరిశుభ్రత చర్యలు, ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు.అనంతరం ఖైరతాబాద్ సర్కిల్‌లో అమీర్‌పేట్, పంజాగుట్ట, బేగంపేట్ ప్రాంతాలను జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి కమిషనర్ వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించారు.గ్రేటర్ హైదరాబాద్ ఆరోగ్య పరిరక్షణకు ఈ నెల 29 నుంచి ప్రారంభమైన వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ఆగస్ట్ 8 వరకూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనీ 150 వార్డులలో చేపడుతున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణ , సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, తమ ఇంటి చుట్టూ నీరు నిలవకుండా చూస్తూ, పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

కాలనీల్లో పర్యటిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తదితరులు

వాటర్‌స్పోర్ట్స్‌కు తెలంగాణ హబ్‌గా మారుతోంది : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్,జూలై 30,ప్రభావార్త: అన్ని క్రీడల తరహాలోనే వాటర్ స్పోర్ట్స్‌కు కూడా తెలంగాణ హబ్‌గా మారుతోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన టిస్కాన్ యూత్ ఓపెన్ రెగెట్టా పోటీల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు మెడల్స్ అందజేశారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల సెయిలర్లు ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం సంతోషంగా ఉందన్నారు. యూత్ ఓపెన్ రెగెట్టా ఆప్టిమిస్ట్ మెయిన్ ఫ్లీట్ బాలుర విభాగంలో మహ్మద్ రిజ్వాన్ గోల్డ్ మెడల్ గెలవగా..కృష్ణ వెంకటాచలం రామకృష్ణ సిల్వర్, ఆకాశ్ కుమార్ కాంస్యాన్ని సొంతం చేసుకున్నారు. ఇదే కేటగిరీలో బాలికల విభాగంలో తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ కు చెందిన షేర్ రమీజా భాను స్వర్ణం గెలవగా... సికింగ్రాబాద్ సెయిలింగ్ క్లబ్ సెయిలర్ శ్రింగేరి రాయ్ రజతాన్ని, తెలంగాణకు చెందిన చంద్రలేఖ కాంస్యం కైవసం చేసుకున్నారు. ఐఎల్ సిఎ4 కేటగిరీలో బాలుర విభాగంలో రమాకాంత్, ప్రీతిసివాల్, అంకిత్ సింగ్ సిసోడియా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. బాలికల విభాగంలో ఆస్తా పాండే స్వర్ణం, తుల్సీ పట్లే రజతం, కాత్యాయని కౌశిక్ కాంస్యం సాధించారు. ఆప్టిమిస్ట్ గ్రీన్ ఫ్లీట్ బాలుర విభాగంలో ఆడ్రియన్ ఆంటోని స్వర్ణం, యువరాజ్ రజతం, వి.హనుమంతు కాంస్యం సాధించారు. ఆప్టిమిస్ట్ గ్రీన్ ఫ్లీట్ బాలికల విభాగంలో సోనియా బరార్ స్వర్ణం, జె.శిరీష రజతం, శ్రిష్టి బరార్ కాంస్యం సాధించారు. ఇక 29ఈఆర్ బాలుర విభాగంలో అజయ్ గజ్జి,సత్యం జా స్వర్ణం, శరణ్య జాదవ్, శివం వాల్మీకి రజతం, ఆకాశ్ ఎం తంగాయ్,కృష్ణ దివాకర్ కాంస్యం సాధించారు. 420 మిక్స్‌డ్ కేటగిరీలో తనూజా కామేశ్వర్, శ్రవణ్ కత్రావత్ స్వర్ణం, సమృద్ధి, పార్థ్ సింగ్ చౌహాన్ రజతం, ఏకలవ్య బతం, వనిషికా సికర్వార్ కాంస్యం గెలిచారు

గెలుపొదిన విజేతలతో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తదితరులు

నగరంలో కురిసిన వర్షం

-ట్రాఫిక్ వలయంలో వాహనదారుల ఇక్కట్లు

హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త: గత మూడు రోజులుగా నగరవాసులకు ఉపశమనం కలిగించిన వరుణుడు బుధవారం చిరుజల్లులతో పలకరించాడు. అయితే సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షానికే పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ముఖ్యంగా ఐటీ కంపెనీ ఉద్యోగులు ఒకేసారి కార్యాలయాల నుంచి బయటకు రావడంతో గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీ, మాదాపూర్, కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు స్తంభించాయి. వాహనాలు నెమ్మదిగా ముందుకు సాగడంతో ట్రాఫిక్ వలయంలో చిక్కుకున్న వాహనదారులు ఇబ్బంది పడ్డారు. చిన్నపాటి వర్షానికే నరకం చూస్తున్నామని వాహనదారులు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, ట్రాఫిక్ అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేయాలని అభ్యర్థించారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి

ధర్నాలో మాట్లాడుతున్న తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు

ధర్నాచౌక్, జూలై 30, ప్రభాతవార్త: ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం ఫీజు రీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నానుద్దేసించి సుమన్ మాదిగ మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవటం వల్ల పేద విద్యార్థులు ఎన్నో అవమానాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని, తక్షణమే ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, అన్ని ప్రైవేట్ కళాశాలలో పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి మాచర్ల ప్రభుదాస్, నాయకులు శ్రీకాంత్ మాదిగ, అజయ్‌మాదిగ, యాదగిరి మాదిగ, సుదర్శన్‌మాదిగ, డిఆర్‌పీఎస్ నాయకులు సి.డబ్బరాజు, సాగర్ పాల్గొన్నారు.

ఘరానా చైన్‌స్నాచర్ల అరెస్టు

- రెండు బైకులు, తొమ్మిది సెల్‌ఫోన్ల స్వాధీనం

చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడిన ముఠా అరెస్టును చూపిస్తున్న జీడిమెట్ల డిటెక్ట్యూ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ ఎస్.కనకయ్య , బృందం

కుత్బుల్లాపూర్, జూలై 30 ప్రభాతవార్త జంట నగరాలు, శివార్లలోని మహిళలు, అమాయకులే లక్ష్యంగా ఎంచుకుని ఫోన్‌లతో పాటు చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఐదుగురు గల ముఠాను జీడిమెట్ల క్రైమ్‌పోలీసు విభాగం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. తాగుడు, గంజాయి వంటి మత్తుపదార్థాలు, వ్యసనాలకు బానిసలైన ఐదుగురు యువకులు నగర, శివారు ప్రాంతాలలో చైన్‌స్నాచింగ్‌లు, దొంగతనాలకు పాల్పడుతూ పట్టుపడ్డారు. జీడిమెట్ల డిటెక్ట్యూ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కనకయ్య తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మెట్రోరైల్ బ్రిడ్జిల క్రింద కలిసే యువకులు తరచూ కలుస్తూ స్నేహితులు కావడంతో ప్రతినిత్యం తాగుడుకు బానిసయ్యారు. కూకట్‌పల్లికి చెందిన విజయ్‌నాథ్(19),జగద్గిరిగుట్ట దీన బంధుకాలనీకి చెందిన శివ(21), జగద్గిరిగుట్ట అంజయ్యనగర్‌కు చెందిన ఆర్.నరేశ్ అలియాస్ నరేశ్‌నాయక్(23), జగద్గిరిగుట్టకు చెందిన కుమార్,వెంకట్‌లు నిత్యం మెట్రోస్టేషన్ల క్రిందిఖాలీ ప్రాంతాలలో నిత్యం కలుస్తూ పరిచయం చేసుకున్నారు. వీరందరూ ప్రతినిత్యం కలుస్తూ మధ్యం సేవిస్తూ, గంజాయి సేవిస్తూ జల్సాలకు అలవాటుపడ్డారు. ఈనెల 18న షాపూర్‌నగర్‌లో ప్రైవేటు ఉద్యోగిని బస్సుదిగి హోటల్‌శుభం నుండి నడుచుకుంటూ వెళుతున్న అఖిల(21)వద్దకు వచ్చిన ఇద్దరు యువకులు ఆఖిల ఫోన్ లాక్కొని ఆమెను కిందికితోసి పారిపోయారు. వారు ఒక్కతోపుతోసే సరికి అఖిల కుడిచెవికి గాయం అయ్యింది. అనంతరం ఆమె తేరుకుని చూడగా నల్లరంగు బైక్‌పై వచ్చిన ఇద్దరు యువకులు తనను నెట్టేసి ఫోన్ లాక్కొనిపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు జీడిమెట్ల క్రైమ్‌బ్రాంచ్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ కనకయ్య ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. షాపూర్‌నగర్, చుట్టుపక్కల, ప్రధానరోడ్లు, సమీప కాలనీలలో ఉన్న సిసి కెమెరా పుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించగా దొంగలు గతంలోనూ పలు దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించి నిఘా ముమ్మరం చేశారు. వీరి రికార్డులను పరిశీలించగా వీరు కూకట్‌పల్లి, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, మాదాపూర్ తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలలో దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించి నిఘాముమ్మరం చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు జీడిమెట్లలో సంచరిస్తున్నట్లు గుర్తింర్తిన క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు వీనిని చాకచక్యంగా పట్టుకుని విచారించగానగర శివారు పోలీస్‌స్టేషన్ల పరిధిలలోని కూకట్‌పల్లి, జీడిమెట్ల, మాదాపూర్, జెఎన్‌టియు, ప్రశాంత్‌నగర్ తదితర ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడనట్లు ఒప్పుకున్నారు. వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలలో దొంగతనాలకు పాల్పడిన ఐదుగురు నిందితులను జీడిమెట్ల డిటెక్ట్యూ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కనకయ్య, ఆయన బృందం సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్యామ్‌బాబు, ఆర్. శ్రీనివాస్‌రెడ్డి, కానిస్టేబుల్స్ ప్రేమ్‌కుమార్,టి.నరేశ్ కుమార్, వి.సత్యనారాయణలు కేసును ఛేదించారు. నిరంతరం శ్రమించి నేరస్తులను పట్టుకున్న జీడిమెట్ల క్రైమ్ బృందాన్ని బాలానగర్ సహయ పోలీసు కమిషనర్ (ఎసిపి) పి.నరేశ్‌రెడ్డి అభినందించారు.

గడ్డిమందు తాగి యువకుడు ఆత్మహత్య

పేట్ బషీరాబాద్, జూలై 30, ప్రభాతవార్త : ఆరోగ్య సమస్యలతో మానసిక ఆందోళన చెంది ఓ యువకుడ గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి, గణపవరం మండలం, పెద్దర గ్రామానికి చెందిన శివవర్మ (28) గత 3సంవత్సరాలుగా తెల్లాపూర్‌లో నివాసం ఉంటూ ప్రైవేట్ కళాశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్‌గా పని చేస్తున్నాడు. కాగా ఈ నెల 29న స్కూల్‌కు వెళ్తున్నాని ఇంట్లో చెప్పి, అతడి స్నేహితుడైన ప్రవీణ్‌ను కలవడానికి మల్లన్నకాలనీ దగ్గరలో ఉన్న తోటకు వచ్చాడు. శివవర్మకు అనారోగ్య సమస్యలు ఉండటం వలన మానసిక ఆందోళన చెంది గడ్డి మందు తాగాడు. అక్కడే తోటలో పని చేసేవారఉ గమనించి అతన్ని శ్రీమేరు హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 11గంటలకు మృతి చెందినట్లు డ్యూటీ డాక్టర్ తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు అవంతి ఆహ్వానం

హైదరాబాద్ జూలై30,ప్రభాతవార్త :

అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల 20వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను అవంతి విద్యాసంస్థల చైర్మన్ మాజీ మంత్రి ఎం. శ్రీనివాస్ రావు రాజభవన్‌లో కలిసి విజ్ఞప్తి చేశారు. అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్లో ఇంజనీరింగ్, ఫార్మసీ, మేనేజ్మెంట్, అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యను అందించే 20 ప్రతిష్టాత్మక సంస్థల నెట్వర్క్ అభివృద్ధి చెందిందని ఆయన గవర్నర్‌కు వివరించారు. విద్యా నైపుణ్యానికి అవంతి విద్యా సంస్థలు ఒక వెలుగుగా నిలుస్తోందన్నారు. సెప్టెంబర్ 2025లో జరిగే వార్షికోత్సవ వేడుకలకు రావడానికి అవసరమైన తేదీని ఇవ్వాలని ఆయన గవర్నర్కు విజ్ఞప్తి చేశారు.

అర్హులందరికీ రేషన్ కార్డుల మంజూరు : పద్మారావు గౌడ్

ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌తో ఎఎస్ఓ చాముండేశ్వరి

సికింద్రాబాద్, జూలై 30 ప్రభాతవార్త:

సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ తొమ్మిదో రేషన్ సర్కిల్ పౌర సరఫరాల అధికారి శ్రీమతి చాముండేశ్వరి నేతృత్వంలోని పౌర సరఫరాల అధికారుల బృందం బుధవారం సితాఫలమండీ లోని ఎం.ఎల్. ఏ. క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ తో సమావేశమైంది. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ పౌర సరఫరాల విభాగం కార్యకలాపాలను సమీక్షించారు. కొత్త కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని, అర్హులకు కార్డులు జారీ చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు.

అడిక్‌మెట్ డివిజన్‌లో ప్రత్యేక వర్షాకాల డ్రైవ్

అడిక్‌మెట్ డివిజన్‌లో ప్రత్యేక వర్షాకాల డ్రైవ్‌ను పరిశీలిస్తున్న జిహెచ్ఎంసి ఏఎంఓహెచ్ డాక్టర్ ప్రవీణ, బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.సురేందర్ తదితరులు

చిక్కడపల్లి, జూలై 30 ప్రభాతవార్త:

వర్షాకాలంలో వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి ప్రజల భద్రతను నిర్ధారించడానికి, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) ప్రత్యేక వర్షాకాల డ్రైవ్‌ను ప్రారంభించిందని జిహెచ్ఎంసి సర్కిల్-15 సహాయ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ప్రవీణ తెలిపారు. ఇందులలో భాగంగా బుధవారం అడిక్‌మెట్ డివిజన్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన నివారణ చర్యలను బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.సురేందర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. చెత్తను తొలగించడం, గుంతలను మరమ్మతు చేయడం, నిర్మాణ శిథిలాలను తొలగించడం, దోమల పెంపకాన్ని నియంత్రించడం, డెంగ్యూ ప్రభావిత ప్రాంతాల్లోని ఇళ్లను తనిఖీ చేయడంపై ఈ డ్రైవ్ దృష్టి పెడుతుందన్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 8 వరకు ప్రత్యేక రుతుపవనాల డ్రైవ్ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమం చేపట్టడం వల్ల సాధారణ పారిశుధ్య కార్యకలాపాలతో పాటు, ఉదయం 5.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు ఇంటెన్సివ్ పారిశుధ్యం ఉంటుందన్నారు. చెత్త దుర్భల ప్రదేశాలను తొలగించడం, నిర్మాణ కూల్చివేత వ్యర్థాలను తొలగించడం, మున్సిపల్ ఘన వ్యర్థాలు, ఆకుపచ్చ వ్యర్థాలు ఇటీవలి వర్షాల నుండి వచ్చిన సిల్ట్‌పై ఈ డ్రైవ్ దృష్టి సారిస్తుందన్నారు. పారిశుధ్య కార్మికులు రోడ్లు, కాలనీలు, ప్రజా ప్రదేశాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. మురుగు కాలువలను శుభ్రం చేయడానికి, నీరు నిలిచిపోకుండా నిరోధించడానికి చర్యలు తీసుకున్నారు. దోమల బెడదను అనుమతిస్తుంది ఎంటమాలజీ విభాగం అధికారులు ఫాగింగ్ లార్వా నిరోధక కార్యకలాపాలను నిర్వహించారు.

చార్మినార్‌లో బిజెపి నాయకులు హౌస్ అరెస్ట్

సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

చార్మినార్.జూలై 30 ప్రభాతవార్త :

బంజారాహిల్స్‌లోని ఆలయాన్ని కూల్చివేసిన సంఘటనలో బిజెపి నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ముందు జాగ్రత్తగా మీర్‌చౌక్ పోలీసులు బుధవారం చార్మినార్ నియోజకవర్గానికి చెందిన బిజెపి మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీని హౌస్ అరెస్ట్ చేశారు.

ఆరోగ్య సమస్యలతో వివాహిత ఆత్మహత్య

పేట్ బషీరాబాద్, జూలై 30, ప్రభాతవార్త

ఆరోగ్య సమస్యలతో మనస్థాపం చెంది ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోలే రవలి (27), భర్త అనిల్, వీరికి ఇద్దరు పిల్లలు. చింతల్‌లోని ఎంఎన్ రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్నారు. కాగా ఆరోగ్య సమస్యలతో జీవితంపై విరక్తి చెంది బుధవారం ఉదయం సుమారు 11:30గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి చెల్లి తన అక్క ఇంటికి వెళ్ళేసరికి అక్కడ ఫ్యాన్‌కు వేలాడుతున్న రవలిని చూసి వెంటనే 108 అంబులెన్స్‌లో మల్లారెడ్డి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అక్కడ డ్యూటీ డాక్టర్లు పరిశీలించి అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలనడం సరికాదు

-సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ వెంటనే వెనక్కు తీసుకోవాలి
-సేవాలాల్‌సేన జాతీయ అధ్యక్షులు భూక్యాసంజీవ్ నాయక్

హైదరాబాద్,జూలై 30,ప్రభాతవార్త:

ఎస్టీజాబితానుంచి లంబాడీ, సుగాలి, బంజారా తెగలను తొలగించాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపి సోయం బాబురావులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం సరికాదని దీనివెనక కుట్ర దాగి ఉందని సేవాలాల్‌సేన జాతీయ అధ్యక్షులు భూక్యాసంజీవ్ నాయక్ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లండాడీలకు వ్యతిరేకంగా కేసు వేసింది కాంగ్రెస్‌పార్టీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన అనుచరుడని విమర్శించారు. లంబాడీల ఓట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఇప్పుడు లంబాడీలపై విషం చిమ్మడం సరికాదన్నారు. ఇదంతా లగచర్లలో లంబాడీలు తిరుగుబాటు చేసినందుకే తమ వర్గాన్ని ఇబ్బంది పెట్టెందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే మంత్రివర్గంలో లంబాడీలకు చోటు కల్పించకుండా అన్యాయం చేశారని మండిపడ్డారు. అన్నదమ్ములాంటి ఆదివాసీ,గిరిజనుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దీన్ని యావత్ లంబాడీ జాతి గమనిస్తుందని దీన్ని సిఎం రేవంత్‌రెడ్డి సరిదిద్ది వారితో మాట్లాడి పిటిషన్ వెనక్కు తీసుకునేలా కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో గ్రేటర్ అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, విద్యార్థి సేన అధ్యక్షులు రాజు రాథోడ్, భూక్యా రమేష్ నాయక్, రవిరాథోడ్, సక్రునాయక్, శ్రీనివాస్‌నాయక్, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సంజీవ్ నాయక్ తదితరులు

మూడునెలలు బిల్లు కట్టకపోతే ..పవర్‌కట్

-కమర్షియల్, బిల్‌స్టాప్ కనెక్షన్లపై ప్రత్యేక డ్రైవ్
-ఛీఫ్ ఇంజనీర్ పాండ్యా నాయక్

హైదరాబాద్ జూలై 30, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి నిరంతం కృషి చేస్తున్నామని రంగారెడ్డి జోన్ ఛీఫ్ ఇంజనీర్ పాండ్యా నాయక్ అన్నారు. టిజిఎస్ పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖీ ఆదేశాల మేరకు బస్తీబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం జనరల్ మేనేజర్ అంజయ్య, సైబర్‌సిటీ ఎస్ చంద్రశేఖర్, డిఈ శ్యామ్‌లతో కలిసి కొండాపూర్ డివిజన్లో గల 11 కెవి రాఘవేంద్ర నగర్ ఫీడర్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాండ్యా నాయక్ మాట్లాడుతూ..రంగారెడ్డి జోన్ సైబర్ సిటీ సర్కిల్ లో ఉన్న క్యాటగిరి 2 మరియు క్యాటగిరి 3 మొండిబకాయలు వసూళ్ల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని ముఖ్యంగా కమర్షియల్ సర్వీసులు గత మూడు నెలలుగా పేమెంట్ చేయకుండా సప్లై వాడుతున్న కనెక్షన్లు వెంటనే డిస్కనెక్ట్ చేసి బకాయిలను వసూలు చేయాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. అలాగే హెచ్‌టి బిల్ స్టాప్ సర్వీస్ లకు నోటీసు బోర్డులు సత్వరమే ఫిక్స్ చేసి వాటి పైన ఉన్న లింకు సర్వీసులను గుర్తించి వాటిని డిస్కనెక్ట్ చేసి బకాయిలను వసూలు చేయాలని ఆదేశించారు. జిఎం అంజయ్య మాట్లాడుతూ హెచ్‌టి సర్వీసులకు సంబంధించి డ్యూ డేట్ లోపల కట్టాలని లేని పక్షంలో కనెక్షన్ కట్ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గత జనవరి నుండి జూన్ వరకు ఎక్కువగా విద్యుత్ అంతరాయాలపై 1912 కాల్ సెంటర్లకు ఎక్కువగా ఫిర్యాదులు వచ్చిన ఫీడర్‌ను తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. అలాగేపై అధికారుల పర్మిషన్ లేకుండా లైన్ క్లియరెన్స్‌లు తీసుకోవద్దని , అత్యవసర పరిస్థితులలో అనుమతి తీసుకున్నాకనే లైన్ క్లియర్ తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు.

రాఘవేంద్రనగర్‌లో పర్యటిస్తున్న పాండ్యానాయక్, అంజయ్య, ఎస్ఈ చంద్రశేఖర్, డిఈ శ్యాం తదితరులు

జిహెచ్ఎంసి ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

-యూనియన్ గుర్తింపు ఎన్నికలు వెంటనే నిర్వహించాలి
-కమిషనర్‌కు ఐఎన్‌టియుసి ప్రెసిడెంట్ సంజీవరెడ్డి వినతి

హైదరాబాద్,జూలై 30,ప్రభాతవార్త:

జీహెచ్ఎంసీ పర్మినెంట్ ఉద్యోగులకు ఒక్కొక్కరికి 150 చదరపు గజాల స్థలాన్ని కేటాయించాలని ఐఎన్టీయూసీ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ డాక్టర్ జి. సంజీవరెడ్డి జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ను కోరారు. ఈ మేరకు సంజీవరెడ్డి ఐఎన్టీయూసీ నేతలతో కలిసి బుధవారం కమిషనర్ ను ప్రధాన కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని కూడా సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల్లో చాలా మందికి సొంత ఇళ్లు లేదని, ఏళ్లుగా జీహెచ్ఎంసీనే నమ్ముకుని పని చేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులందరికీ ఇండ్ల స్థలాలను కేటాయించాలని కోరారు. దీంతో పాటు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జీహెచ్ఎంసీ యూనియన్ గుర్తింపు ఎన్నికలను కూడా నిర్వహించి, కార్మికులు, ఉద్యోగుల తరపున గళం విన్పించే అవకాశం కల్పించాలని కోరారు. ఉద్యోగుల పలు రకాల అనారోగ్య సమస్యలతో తరుచూ బాధపడుతున్నారని, వారు హాస్పిటల్స్ లో వైద్యం పొందేందుకు వీలుగా రాష్ట్రంలోని వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగుల మాదిరిగానే హెల్త్ ఇన్సూరెన్స్ ప్యాకేజీని రూ. 15 లక్షల వరకు పెంచాలని కోరారు. చాలా కాలంగా ఎంతో మంది నాలుగో తరగతి ఉద్యోగులు పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారని, వీరిలో చాలా మంది ఎదురుచూసి పదవీ విరమణలు కూడా పొందుతున్నారని, తద్వారా ఉద్యోగులు పదోన్నతులు పొందే హక్కును కొల్పోతున్నారని వివరిస్తూ, వెంటనే పదోన్నతులను కల్పించాలన్నారు. ప్రస్తుతం ఆయా సర్కిళ్లలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లుగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ ఆఫీసర్లకు వెంటనే డిప్యూటీ కమిషనర్లుగా పదోన్నతులు కల్పించాలని, ఇటీవలే ఎలాంటి కారణాల్లేకుండా బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్ స్పెక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి వేధింపులకు గురి చేస్తున్నారని, వెంటనే నోటీసులను వెనక్కి తీసుకుని వేధింపులను ఆపివేయాలని సంజీవరెడ్డి కమిషనర్ కర్ణన్ ను కోరారు. వినతి పత్రం సమర్పించిన సంజీవరెడ్డితో పాటు ఐఎన్టీయూసీ గుర్తింపు పొందిన మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ ఆర్.డి. చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీ ఏపీఎస్ గాంధీ, ఉమెన్ కమిటీ చైర్ పర్సన్ ఎల్. మెర్సీ, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం. మోజెస్, అడిషనల్ జనరల్ సెక్రటరీ కే. శివకుమార్ ఉన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సంజీవరెడ్డి, ఆదిల్ షరీఫ్, చంద్రశేఖర్ తదితరులు

మట్టి లోడ్లతో దూసుకెళ్తున్న లారీలు

-పట్టించుకోని సంబంధిత అధికారులు
-ప్రజారోగ్యం,పర్యావరణానికి హాని కలుగుతుందని స్థానికుల ఆందోళన

అత్తాపూర్ జూలై30,ప్రభాతవార్త :

లారీపై కవర్లు కప్పకుండా మట్టి తరలించడం అనేది నిబంధనలకు విరుద్ధం అయినప్పటికి పట్టించుకోవాల్సి ఆర్టీఎ, ట్రాఫిక్ పోలీసులు మాత్రం చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారని తనిఖీలు మరచారని స్థానికులు, ప్రయాణికుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. మట్టిని తరలించేటప్పుడు దుమ్ము రాకుండా, పర్యావరణాన్ని కాపాడేందుకు లారీపై టార్పాలిన్ లేదా కవర్ కప్పడం తప్పనిసరి అయినప్పటికి కొందరు వ్యక్తులు ఈ నిబంధనను పాటించకుండా మట్టిని తరలిస్తున్నారని దినితో దుమ్ము, ధూళి వ్యాపించి ప్రజారోగ్యం, పర్యావరణానికి హాని కలుగుతుందని వాపోతున్నారు. రాజేంద్రనగర్ మండలంలోని ఆయా రహదారులలో ఎర్ర,నల్ల మట్టి టీప్పర్లు,లారీలు ఇష్టారాజ్యంగా నడుపుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుమ్ము లేవకుండా నీరు చల్లిన తర్వాత టార్పాలిన్ (కవర్లు) కప్పుకొని నిర్ణీత వేగంతో లారీలను తీసుకెళ్లాలి.కాని కొందరు యజమానులు ఒత్తిడితో అధిక ట్రీప్పులు చేయాలనే ఉద్దేశంతో వేగంగా వాహనాలు నడుపుతున్నారు.దీనికి తోడు స్పీడ్ బ్రేకర్లు, గుంతల వద్ద అదే వేగంతో వెళ్తుండటంతో లారీలోని ఎర్ర మట్టి,కంకర రహదారులపై పడుతున్నాయి.ఇతర వాహనాదారులు ప్రమాదాలు బారిన పడుతున్నారు.అయితే బుధవారం రాజేంద్రనగర్ నుండి హిమాయత్‌సాగర్ వెళ్లే మార్గంలో ఓ టీప్పర్‌లో మట్టితో కవర్లు కప్పకుండా తీసుకెళ్తుడడంతో వెనక వచ్చే ఇతర వాహనాదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

తనిఖీలు చేయారా ?

కొందరు టీప్పర్ లారీల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా మట్టి,కంకర లోడును తీసుకెళ్తాన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నా లారీల నుంచి విపరీతమైన పొగ,దుమ్ము, వెలువడుతుండటంతో ప్రయాణిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.లారీల వేగాన్ని అధికలోడును నియంత్రించి ,వాహనాల సామర్థ్యాన్ని పరిశీలించాల్సిన సంబంధిత అధికారులు ఆదిశగా తనిఖీలు చేపట్టకుండా మామూలుగా తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

హిమాయత్ సాగర్ వెళ్లే దారిలో ఎలాంటి కవర్లు లేకుండా మట్టి లోడ్‌తో దుసుకపోతున్న లారీ దృశ్యం

పేదల వైద్య సేవలకు సహకారం : పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, జూలై 30 ప్రభాతవార్త:

సికింద్రాబాద్ లోని తుకారం గేట్ కు చెందిన మక్కల లక్ష్మణ్ లాలాపేట కు చెందిన షేఖ్ బషీర్, సితాఫల మండీ కి చెందిన మానేపల్లి సిద్దార్థ్ , ఉమ్మడి కమల లు అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ వారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.6.80 లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి లెటర్ అఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సీ) పత్రాలను సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో బుధవారం అందించారు. ఈకార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. నేతలు, అధికారులు పాల్గొన్నారు. పద్మారావు గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని అన్నారు.

మంచి నీరు,డ్రైనేజీ సమస్యలు పరిష్కారం

న-జలమండలి సర్కిల్ 4 సిజిఎం నారాయణ

మైలార్‌దేవ్‌పల్లి,జూలై 30 ప్రభాతవార్త : రాజేంద్రనగర్‌లో మంచినీటి సరఫరా,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకుంటామని జలమండలి సర్కిల్ 4 సిజిఎం నారాయణ అన్నారు.రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆయన ప్రజలు నుంచి వచ్చిన సమస్యలను తెలుసుకునేందుకు జిఎం సాయిలక్ష్మి,డిజిఎం జోహర్ అలీ, రేణుకలతో కలిసి పర్యటించారు.స్థానిక ప్రజలను స్వయంగా సమస్యలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పనులు కోసం అంచనాలు రూపొందించి పరిశీలించేందుకు స్థానిక అధికారులు పని చేస్తారని ఆయన తెలియజేశారు.ప్రజలు నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించటానికి అన్ని విధాలు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

దేవాలయాలు సనాతన ధర్మానికి ప్రతీకలు

-ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్

చిక్కడపల్లి, జూలై 30 ప్రభాతవార్త:

దేవాలయాలు సనాతన ధర్మానికి ప్రతీకలుగా నిలుస్తాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, మాజీ ఎంపి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్ యాదవ్, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. బుధవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని పవ్రితమైన లక్ష్మీ గణపతి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించతలపెట్టిన షెడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ మారిశెట్టి నర్సింగరావు, ఈవో పి.లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే పూసరాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎం.ఎన్ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ యువనేత ముఠా జయసింహ, తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు శివకుమార్ జె. శివకుమార్, ఎం రాజేష్ , సాయి కీర్తి, భానుచందర్, గజానంద్ ,భాగ్యలక్ష్మి, గుర్రం దినేష్, సురేష్ యాదవ్, స్థానిక కంటెస్టెంట్ కార్పొరేటర్ గుర్రం చంద్రకళ శంకర్,బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు డిఎస్ రెడ్డి. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులుఅభిషేక్ కెనేడి, ఎం.రాకేశ్‌కుమార్, నవీన్‌కుమార్, కాంగ్రెస్ నేతలు శీలం సత్యనారాయణ, జయేంద్ర బాబు, సంజీవరెడ్డి, బిఆర్ఎస్ నేతలు ముఠా నరేష్, పున్నసత్యనారాయణ, బిజెపి నేతలు రత్న సాయి చందు, కవిత తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లక్ష్మీ గణపతి దేవాలయం పెద్దు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

కళ, విద్య రెండు కళ్లుగా సాయి అంకిత ప్రస్థానం

రవీంద్రభారతి, జూలై 30 ప్రభాతవార్త : ఒకపక్క భారతీయ శాస్త్రీయ కళలపై మక్కువ మరోవైపు విద్య పరమావధిగా ఒకే సమయంతో రెండురంగాలను తన రెండు కళ్లుగా కోటంరాజు సాయిఅంకిత ప్రస్థానం కొనసాగించడం తదనుగుణంగా తల్లిదండ్రులు శైలజ మోహన్‌లు ప్రోత్సహించడం విశేషం... నేటి యువతకు స్ఫూర్తిదాయకం. గత 13 ఏళ్లుగా ప్రముఖ నాట్యగురువు డా. సాయిగీత వద్ద తెలుగువారి కూచిపూడి నృత్యాన్ని అభ్యసిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అన్నమాచార్య మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కాలేజీలో రెగ్యులర్ విద్యార్థిగా శిక్షణ పొంది పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి నృత్యంలో సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులలో ప్రథమస్థానంలో ఉత్తీర్ణత సాధించింది. ప్రస్తుతం ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అమృత ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కూచిపూడి నాట్యశైలిలో జరిగిన నృత్యప్రదర్శనల్లో ఇప్పటికే అనేక ప్రతిష్టాత్మక వేదికలపై రామాయణశబ్దం, రుక్మిణి ప్రవేశదరువు, ఆనందతాడవం, జతిశ్వరం, తిల్లానా, కృష్ణశబ్దం, తరంగం, కామాక్షిస్తుతి, స్వాగతంకృష్ణ లాంటి ఎన్నో అంశాలను లయశృతిబద్ధంగా అద్భుత హావభావాలను ప్రదర్శించి అవార్డులు, రివార్డులు అందుకు సాయిఅంకిత భామాకలాపం అంశాన్ని నేత్రపర్వంగా ప్రదర్శించి విచ్చేసిన అశేష కళాప్రియులు, ప్రేక్షకులను తన్నయుల్నిచేసి హర్షధ్వానాల మధ్య అందరి ప్రశంసలు, శుభాశీస్సులు అందుకుంది. అంకిత పలు కూచిపూడి నృత్యాంశాలకు తానే కొరియోగ్రఫీ చేసుకోవడం విశేషం. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ అతిథులు కళాకారులను జ్ఞాపికలతో సన్మానించి గురువు డా. కె.సాయిగీత కళాసేవను కొనియాడారు.

సాయిఅంకిత కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఒక దృశ్యం

ప్రజా సమస్యల పరిష్కారానికి నిధుల కేటాయింపు

గాయిత్రినగర్ గాంధీ బొమ్మవద్ద 60 ఫీట్ల రోడ్డు సెంటర్ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.

యూసుఫ్‌గూడ, జూలై 30, ప్రభాతవార్త :

బస్తీల కాలనీల అభివృద్ధి కోసం అవసరమయ్యే విధంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని గాయిత్రినగర్‌లో 60 ఫీట్ల రోడ్డు సెంటర్ పార్క్ పనులను ఆమె పరిశీలించారు. జరిగే అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏతః రంజిత్, కాలనీ అధ్యక్షులు కృష్ణారావు, జితేందర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడాలి

ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మాగంటి వజ్రనాథ్.

యూసుఫ్‌గూడ, జూలై 30, ప్రభాతవార్త :

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అన్ని వేళల అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మాగంటి వజ్రనాథ్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కృష్ణారావును కలిశారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలకు గాను బీఆర్ఎస్ పార్టీ తరఫున ఇంచార్జ్‌గా ఎర్రగడ్డ డివిజన్‌కు కృష్ణారావును నియమించటంతో ఆయనను కలవటం జరిగిందని మాగంటి వజ్రనాథ్ తెలిపారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆశయాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

ప్రజా పాలనే కాంగ్రెస్ లక్ష్యం

**యూ

బిసిలకు ఎవరు ఏం చేశారో బహిర్గతం చేయాలి

-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

ముషీరాబాద్, జూలై 30, ప్రభాతవార్త: బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిర్గతం చేయాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. బుధవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఏనాడూ బీసీల ఊసే ఎత్తలేదని, అధికారం కోల్పోయిన తరువాత బీసీలపై ఎనలేని ప్రేమ చూపిస్తూ అటు కేసీఆర్, ఇటు కవిత పోటీ పడి రోడ్డెక్కుతున్నారని విమర్శించారు. వందేళ్ల చరిత్ర అని చెప్పుకునే కాంగ్రెస్ బీసీలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం బీసీలను మభ్యపెట్టటానికే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ బీసీ పేరుతో చేస్తానని ప్రకటించటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ కేవలం తెలుగుదేశం మాత్రమేనని స్పష్టం చేశారు.

ఒబిసి విభాగంలో నియామక బాధ్యతలు స్వీకరణ

నియామకపత్రాలు అందజేసిన రవి ముదిరాజు

నిజాంపేట్, జూలై 30, ప్రభాతవార్త

ఏప్రిల్ 4న కుత్బుల్లాపూర్ ఇన్చార్జ్ హనుమంత రెడ్డి నుండి తీసుకున్న పదవులు రవి ముదిరాజు కంటిన్యూ చేస్తూ, ఎన్ఎంసి ఓబీసీ సెల్ మహిళా అధ్యక్షురాలుగా కుంచపు రమా, ఓబిసి సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా సర్ల లక్ష్మణ్, 12 డివిజన్ ప్రెసిడెంట్‌గా కుంచాల పుల్లయ్య, 28 డివిజన్ ప్రెసిడెంట్‌గా గారేలా రాధిక, 29 డివిజన్ ప్రెసిడెంట్‌గా మేఘన, 33 డివిజన్ ప్రెసిడెంట్‌గా నవ్వని రవి ముదిరాజు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఓబీసీ విభాగం అధ్యక్షులు జి. రవి ముదిరాజుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరర రవి ముదిరాజ్ నూతనంగా ఓబీసీ విభాగంలో నియామక బాధ్యతలు తీసుకున్న అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

భారతీయ యోగ సంస్థాన్ వ్యవస్థాపకుడు ప్రకాష్ లాల్ 15వ వర్ధంతి

భారతీయ యోగ సంస్థాన్ వ్యవస్థాపకుడికి నివాళులర్పిస్తున్న యోగా మాస్టర్ దేవేందర్

జీడిమెట్ల, జూలై 30, ప్రభాతవార్త

భారతీయ యోగ సంస్థాన్ వ్యవస్థాపకుడు ప్రకాష్ లాల్ 15వ వర్ధంతి కార్యక్రమం బుధవవారం శ్రీ సాయి కాలనీ, చింతల్‌లోని ఉచిత యోగా సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగా మాస్టర్ దేవేందర్, మాస్టర్ ఆనంద్‌లు విచ్చేసి, ప్రకాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాస్టర్ దేవేందర్ మాట్లాడుతూ జియో, జీవన్ దో అనే నినాదం ప్రతి యొక్క యోగా సాధకుడు ముందుకు వెల్లాలని సూచించారు. ప్రతి ఒక్కరికి ఉచితంగా యోగా నేర్పించాలనే లక్ష్యంగా ప్రకాష్ లాల్ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని, ఢిల్లిలో తన 2ఎకరాల స్థలం ట్రస్ట్‌కి విరాళంగా ఇచ్చారని, సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు విదేశాలలో, భారత దేశంలో సుమారు 4000 యోగా సెంటర్లు ఉచితంగా యోగా నేర్పిస్తున్నాయని తెలిపారు. సాధకులు సేవా భావంతో సేవా చేయాలని, ప్రతి ఒక్కరు యోగా చేసే విధంగా మనం వారిని ప్రోత్సహించాలని సాధకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మెన్ కన్నెకంటి లక్ష్మన్, కళ్యాణ్ రావ్, శ్రీనివాస్, లక్ష్మి, ఉమాపార్వతి, రఘురామ రాజు, సాగర్, తదితర యోగా సాధకులు పాల్గొన్నారు.

బీరప్ప ,అక్క మహంకాళి దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, జూలై 30 ప్రభాతవార్తః

కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు 3 అన్న నగర్ చౌరస్తాలోని శ్రీ బీరప్ప దేవాలయంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరప్ప ,అక్క మహంకాళీ దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో కురుమ సంఘం ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో నిర్వహించిన హోమం,పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొని దేవతామూర్తులను దర్శించుకుని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, ముప్పిడి గోపాల్, కంటోన్మెంట్ బోర్డు మాజీ విపి సదా కేశవరెడ్డి బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్, కురుమ సంఘం పెద్దలు కుంటయ్య, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి.కృష్ణారెడ్డి,ఉడత మహేష్, రాజేష్ యాదవ్, మురళీ,రవి తదితరులు పాల్గొన్నారు.

మహంకాళినగర్‌లో కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పాదయాత్ర

మహంకాళి నగర్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ దొడ్ల

కెపిహెచ్బి కాలనీ, జూలై 30, ప్రభాతవార్త

ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని మహంకాళి నగర్‌లో రెండు గల్లీలలో సీసీ రోడ్ల నిర్మాణం చాలా కాలం నుండి పెండింగులో ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి బుధవారం మహంకాళి నగర్ కాలనీలో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణం కొరకు ఇప్పటికే నిధులు మంజూరై ఉన్నాయని, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెట్టి కాలనీని పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీ వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శివరాజ్ గౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రామణమాస పూజలు

నాంపల్లి, జూలై 30 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న అతిపురాతన దేవాలయం శ్రీ సంగమేశ్వర స్వామి మరియు శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఆగస్టు 23 శనివారం వరకు జరిగే శ్రావణమాస ప్రత్యేక పూజలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్న శ్రామణమాసం భారతదేశమంతటా ఆయా రాష్ట్రాల్లో ఒక్కో పేరుతో ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలతో ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ఈ పవిత్ర శ్రావణమాస ప్రత్యేక పూజలలో భాగంగా 28 జూలై 31 గురువారం సుదర్శన అళ్వార్ తిరునక్షత్రం ఉదయం 8నుండి శ్రీ సుదర్శనాళ్వార్ అభిషేకం; ఆగస్టు 6 బుధవారం మూలానక్షత్రం ఉదయం 7గంటలకు శ్రీ సరస్వతీదేవి మూలమంత్ర హోమం; ఆగస్టు 9 శనివారం శ్రవణా నక్షత్రం ఉదయం 9గంటల నుండి శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం; 12 మంగళవారం సంకష్టహర చతుర్థి ఉదయం 9గంటల నుండి శ్రీ గణపతి మూలమంత్ర హోమం, రాత్రి 6గంటల నుండి శ్రీ గణపతి అభిషేకం; 15 శుక్రవారం ఉదయం 9గంటల నుండి శ్రీ లక్ష్మీ హోమం, రాత్రి 6గంటల

శ్రీసంగమేశ్వరస్వామి శ్రావణమాస ప్రత్యేక పూజలు

నుండి శ్రీ లక్ష్మీ సహస్రనామార్చన; 16 శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి రాత్రి 6గంటల నుండి శ్రీ కృష్ణస్వామి అభిషేకం; 19 మంగళవారం ఆరుద్ర నక్షత్రం ఉదయం 7గంటల నుండి శ్రీ రుద్రహోమం; 21 గురువారం మాస శివరాత్రి శ్రీ సంగమేశ్వరస్వామి వారికి ఉదయం 7గంటలకు, 9.30 గంటలకు ఏకవార రుద్రాభిషేకము తదితర పూజలు నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వహణాధికారి పి.లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ తెలిపింది.

బిసి బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో 9వ షెడ్యూల్డ్‌లో చేర్చాలి

సైఫాబాద్, జూలై 30 ప్రభాతవార్త: బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లును పార్లమెంట్‌లో 9వ షెడ్యూల్డ్‌లో చేర్చాలని టిఎస్, ఎపి ఉమ్మడి రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. లేని పక్షంలో బిజెపి నేతలను రాష్ట్రంలో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని సమితి హెచ్చరించింది. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమితి జాతీయ అధ్యక్షుడు కుంట రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో బిసిలను అణగదొక్కిందని, బిజెపి అసలు పట్టించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించడానికి సిద్ధపడితే దీనిని అడ్డుకోవడానికి కేంద్రం చూస్తున్నదని ధ్వజమెత్తారు. 0.1 శాతం సామాజిక వర్గం ఉన్న వ్యక్తిని బిజెపి పార్టీ అధ్యక్షుడిగా నియమించి, 56 శాతం ఉన్న బిసిలను అవమానించిందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో నోరు మెదపని ఎమ్మెల్సీ కవితకు జైలు నుంచి వచ్చిన తరువాత బిసిలపై ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారని ఆయన ఆరోపించారు. బిసి బిల్లు అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేపట్టబోయే ధర్నాలో బిసిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఎర్ర స్వామియాదవ్, నక్కా రాములు యాదవ్, కుమారస్వామియాదవ్ పాల్గొన్నారు.

ఉత్తరయ్య గుడిసెల్లో ఉచిత వైద్య శిబిరం

వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు

కంటోన్మెంట్, జూలై 30 ప్రభాతవార్తః జనహిత సేవా ట్రస్ట్, ఆశ్రిత రెయిన్ బో కమ్యూనిటీ కేర్, కిమ్స్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంటోన్మెంట్ లోని మడ్ ఫోర్ట్ ఉత్తరయ్య గుడిసెల్లో జరిగిన శిబిరంలో కిమ్స్ ఆస్పత్రి డాక్టర్ లు 240 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్ ఒంటినొప్పులు ఉన్నవారికి ఎక్సర్ సైజ్ లను చూపించారు. ఈ శిబిరంలో తిరుమలగిరి మండల ఆర్ఐ సునీల్, బస్తీ వ్యవస్థాపకుడు లింగాని ఉత్తరయ్య, జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నర్సింహ మూర్తి, భరత్ వికాస్ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, ఆశ్రిత సంస్థ శివమ్మ, నగ్మా, శారద, అనిత, జనహిత క్యాంపు కో ఆర్డినేటర్ బి. నర్సింగ్ రావు, కిమ్స్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ జే.విక్రమ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కి ఆత్మీయ ఆహ్వానం



ఆహ్వానాలు, వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

పేట్ బషీరాబాద్, జూలై 30, ప్రభాతవార్త

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అబి.వృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.

కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు

అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

పౌరసరఫరాల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

ముషీరాబాద్, జూలై 30, ప్రభాతవార్త:

త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. బుధవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఆయన పౌర సరఫరాల అధికారులతో కలసి రేషన్ కార్డుల పంపిణీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డుల ఎంక్వైరీ ప్రక్రియను వేగవంతం పూర్తి చేయాలని, రాబోచే కొద్ది రోజుల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ పూర్తి స్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి అపర్ణ, పౌరసరఫరాల అధికారి దీప్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులకు కొన్ని సూచనలు చేశారు.

దివ్యాంగులకు వాహనాలు, లాప్‌టాప్‌ల పంపిణీ...

కెపిహెచ్బి కాలనీ, జూలై 30, ప్రభాతవార్త

బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా జూలై 24న ప్రకటించిన విధంగా బుధవారం తెలంగాణ భవన్‌లో దివ్యాంగులకు 6 వాహనాలు, విద్యార్థులకు 6 ల్యాప్‌టాప్‌లను అందజేశారు. టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్ పాటిమీది జగన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆరు వాహనాలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆరు లాప్టాప్‌లను మాజీ మంత్రి మహమూద్ అలీ, మాజీ ఎంపీ వినోద్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, రావుల చంద్రశేఖర్ రెడ్డిలు ముఖ్య అతిథిగా పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మోహన్‌రావు మాట్లాడుతూ కేటీఆర్ తలపెట్టిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తమ విద్యార్థులకు లాప్టాప్‌లు, ట్యాబ్‌లు అందజేస్తూ వచ్చామని, ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని దివ్యాంగులకు, విద్యార్థులకు వాహనాలు లాప్టాప్‌లు అందజేయడం జరిగిందని చెప్పారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సత్కారం

మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సత్కరిస్తున్న న్యూక్లబ్ అధ్యక్షుడు సోముల ప్రకాశరావు తదితరులు

కంటోన్మెంట్, జూలై 30 ప్రభాతవార్తః

బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్. ఆనంద్‌బాబును సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోని న్యూక్లబ్ అధ్యక్షుడు సోముల ప్రకాశరావు ఘనంగా సత్కరించారు. బుధవారం సోముల ప్రకాశరావు చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డిబి. దేవేందర్ (దేవుడు), న్యూక్లబ్ మెంబర్ చొల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నిధుల వినియోగంపై విచారణ జరపాలి : బస్వరాజ్

శేరిలింగంపల్లి, జూలై 30 ప్రభాతవార్త

శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పియం శ్రీ నిధుల వినియోగంపై విద్యా శాఖాధికారులు సమగ్రవిచారణ జరిపించాలని సందయ్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వై.బశ్వరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి మండల విద్యాశాఖాధికారికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బశ్వరాజ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు పియం శ్రీ కింద ఇటీవల 16లక్షల నిధులు మంజూరయ్యారయ్యాని వాటితో పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునే అవకాశం ఉందని, కనీసం పాఠశాలలో టాయిలెట్స్ లేవని,బ్లాక్‌బోర్డులకు కలర్‌లేదని, తుడవడానికి డస్టర్లు కూడా లేకుండా పోయాయన్నారు 11వందల మంది చదువుతున్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో కనీసం పరిశుభ్రతలేదని, స్కావెంజర్లకు ప్రైవేటు వ్యక్తులు జీతభత్యాలు చెల్లిస్తుండగా ప్రభుత్వం నుంచి స్కావెంజర్ల కోసం వస్తున్న జీతం పైసలు ఎవరు కాజేస్తున్నారో వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని, అదే విధంగా పాఠశాలలో పీయం శ్రీకింద ఇచ్చిన నిధులు ఏ విధంగా ఖర్చుచేశారో పూర్తి వివరాలను సేకరించి విచారణ జరిపించాలని బశ్వరాజ్ డిమాండ్ చేశారు.

ఐఎఫ్‌బిలో ముగిసిన వర్క్‌షాప్

కొంపల్లి, జూలై 30, ప్రభాతవార్త

దూలపల్లిలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ సెంటర్లో క్వాలిటీ ప్లాంటింగ్ మెటీరియల్ ప్రొడక్షన్ ఇన్ ఫారెస్ట్ నర్సరీ అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహించిన వర్క్‌షాప్ బుధవారంతో ముగిసింది. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ (ఎంఓఈఎఫ్‌సిసి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఐఎఫ్‌బి డైరెక్టర్ ఇ.వెంకట్ రెడ్డి (ఐఎఫ్ఎస్) సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఎంతోకాలంగా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన రైతులు సైతం తమ శిక్షణా తరగతుల్లో పాల్గొని అటవీజాతి మొక్కలపై పూర్తి అవగాహన పెంచుకుంటున్నారన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన రైతులు తాము సొంతంగా నర్సరీలు ఏర్పాటు చేసుకొని నాణ్యమైన అటవీ జాతి మొక్కలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కాగితం, ఫర్నిచర్, ప్లైవుడ్ పరిశ్రమలకు కలప అవసరం చాలా ఉందని ఇందుకోసం అత్యంత వేగంగా పెరిగే కలప జాతులను తాము ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న అవసరాలకు ఐదు శాతం కూడా అడవుల నుంచి కలప అందడం లేదని కేవలం ఆగ్రో ఫారెస్ట్రీ మాత్రమే ఈ అవసరాన్ని తీర్చగలుగుతుందన్నారు. నేడు హర్యానా, పంజాబ్ వంటి రాష్ట్రాలు కేవలం ఆగ్రో ఫారెస్ట్ ద్వారానే దేశం యొక్క అవసరాలను తీరుస్తున్న విషయాన్ని మన రైతులు గమనించాలన్నారు. తెలంగాణ భూములు అటవీ జాతి మొక్కలకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని, రైతులు ముందుకు వస్తే ఇక్కడే కలప ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు అవుతాయన్నారు. ఈ సందర్భంగా శిక్షణ అందుకున్న రైతులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ అటవీ జాతులు, పండ్ల మొక్కల పెంపకంలో తాము పొందిన శిక్షణ అత్యంత విలువైనదని హర్షం వ్యక్తం చేశారు. ఈ రంగంలో పనిచేస్తున్న సీనియర్ సైంటిస్టులతో తమకు శిక్షణ తరగతులు నిర్వహించడంతో పాటు నర్సరీ నిర్వహణ అంటు మొక్కల తయారీ, చీడపీడల నివారణ వంటి అంశాలపై అత్యుత్తమ శిక్షణను అందించారన్నారు. తమ వద్ద ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా భోజన వసతులతో పాటు ప్రయాణ చార్జీలు సైతం అందించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైంటిస్టులు డాక్టర్ స్వప్నెందు పట్నాయక్, డాక్టర్ పంకజ్ సింగ్, డాక్టర్ కే.శివ ప్రసాద్ తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ పొందిన రైతుకు సర్టిఫికెట్ అందిస్తున్న ఐఎఫ్‌బి డైరెక్టర్ వెంకట్ రెడ్డి

సుందరీకరణతో చెరువులకు పూర్వవైభవం తెస్తాం : పిఎసి ఛైర్మన్ అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, జూలై 30 ప్రభాతవార్త

శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని చెరువుల సుందరీకరణ పనులను వేగవంతంగా పూర్తిచేసి, చెరువులకు పూర్వవైభవం తీసుకువస్తామని పీఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గ పరిధిలో జరుగుతున్న చెరువుల సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులపై మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మియాపూర్‌డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, చందానగర్ డివిజన్ సీనియర్ నేత రఘునాథ్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చెరువులలో జరుగుతున్న సుందరీకరణ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పనులలో అలసత్వం లేకుండా నిర్ణీత సమయంలో చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. అదే విధంగా మిగిలిన చెరువుల అభివృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్‌లోని పలు కాలనీల నుంచి వచ్చే మురుగునీరు గోపిచెరువు, చాకలి చెరువులలోనికి చేరుతుండటంతో చెరువులు అవుతున్నాయన్నారు. చెరువులు కలుషితం కాకుండా యుద్ధప్రాతిపదికన పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులు కోరారు. ప్రత్యేక డైవర్షన్లను ఏర్పాటు చేసి చెరువులలోనికి మురుగునీరు చేరకుండా చూడాలని, అందుకు ఇరిగేషన్ అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. చెరువులను సుందరీకరించి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ ఈ శ్రీనివాస్, ఈఈ నారాయణ, డీఈ నళిని, ఏఈ లక్ష్మీనారాయణ, ఏఈశ్రీనివాస్:, ఏఈ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల సుందరీకరణ పనులపై ఇరిగేషన్ అధికారులు సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు

యుపిహెచ్‌సిల నిర్మాణలకు స్థల టెండర్ ప్రక్రియ వేగవంతం చేయండి

అధికారులకు కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశం

హైదరాబాద్,జూలై 30,ప్రభాతవార్త:

హైదరాబాద్ జిల్లా పరిధిలో వివిధ ప్రాంతాల్లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలకు స్థలాల గుర్తింపు , టెండర్ ప్రక్రియ సత్వరమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్యాధికారులు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో కంటోన్మెంట్ డిప్యూటీ సీఈవో పల్లవి తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాసిల్దార్లు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు కలసి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు చేపట్టేందుకు అనువైన స్థలాలను గుర్తించి టెండర్ ప్ర

యాప్రాల్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణలపై కొరడా

నేరెడ్ మెట్, జూలై 30 ప్రభాతవార్త: మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని యాప్రాల్ నుంచి కౌకూర్ వరకు పాదచారుల కోసం నిర్మించిన ఫుట్‌పాత్‌లను ఆక్రమంగా ఆక్రమించిన దుకాణదారులు, వ్యాపారులపై మున్సిపల్ అధికారులు శుక్రవారం అట్టహాసంగా డ్రైవ్ నిర్వహించారు. పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో శైలీ గార్డెన్ రోడ్, అమ్ముగూడ రోడ్, జనరల్ బజార్ రోడ్డులపై నిర్వహించిన ఈ డ్రైవ్‌ను జవహర్ నగర్ సీఐ మండవ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు, సీఆర్పీఎఫ్ బలగాల మద్దతుతో ప్రశాంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ మాట్లాడుతూ – "పాదచారుల హక్కులు కాలరాస్తూ, ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం విపరీతంగా పెరిగింది. వాణిజ్య అవసరాల కోసం రోడ్డుపైకి వస్తువులు వేసే పరిస్థితి ఏర్పడింది. రోడ్డు వెంబడి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. మొదటగా నోటీసులు జారీ చేశాం. తల్లడిల్లక ముందుగానే స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్న సూచన ఇచ్చాం. అనంతరం ఎటువంటి ఉద్రిక్తతలు లేకుండా ఈ డ్రైవ్‌ను అమలు చేశాం" అన్నారు.అయితే ఈ చర్యలతో పాదచారులకు గమనం సులభతరమయ్యే అవకాశం ఉందని, వాహనదారులకూ సమస్యలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా పలు ప్రాంతాల్లో ఈ తరహా ఆక్రమణలపై దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు.

బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులు పరిశీలన

మల్కాజిగిరి జులై 30,ప్రభాతవార్త : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్తి రెడ్డి నగర్ లో 1 కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ డి ఈ లౌక్య వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్‌లతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బల్వంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, హేమా, కుమార్, రాములు గౌడ్, మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు,ఉమేష్ సింగ్, కిషోర్ ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కలగొట్ల వెన్నెల ప్రతిభకు అభినందనలు

: జాతీయ బ్యాట్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్

నేరెడ్ మెట్, జూలై 30,ప్రభాతవార్త : భారత్ యువ సంచలనం, హైదరాబాద్‌కు చెందిన కలగొట్ల వెన్నెల మరోసారి భారత ఖ్యాతిని అంతర్జాతీయ వేదికపై నిలిపింది. బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె ప్రతిభను చాటుతూ కాంస్య పథకం సాధించింది. ఈ విజయం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. కలగొట్ల వెన్నెల ప్రదర్శనపై భారత బ్యాడ్మింటన్ ప్రధాన కోచ్ పుల్లెల గోపీచంద్ అభినందనలు తెలిపారు. ఆమె కృషి, నైపుణ్యం మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, "వెన్నెల లాంటి యువ క్రీడాకారులు దేశ భవిష్యత్తుకు ఆశాజనకంగా నిలుస్తున్నారు," అని పేర్కొన్నారు. అంతకుముందు తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి చాముండేశ్వరినాథ్, పుల్లెల గోపీచంద్ తల్లి సుబ్బరావమ్మలను వెన్నెల తండ్రి శ్రీనివాస రెడ్డిలు కలిసి అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ కానూరి వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ బోనాలకు రావాలని మంత్రులకు ఆహ్వానం

బోడుప్పల్ బోనాలకు శ్రీధర్ బాబును ఆహ్వానిస్తున్న మేడ్చల్ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ , మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,పోగుల నర్సింహారెడ్డి తదితరులు

బోడుప్పల్, జులై 30 ప్రభాతవార్త ; బొడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఆగస్టు 3 న బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు ని,కొండా సురేఖ ను వారి నివాసంలో కలిసి బోనాల పండుగకు రావలసిందిగా ఆహ్వానించిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ,బొడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి ,బొడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , బి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ,మాజీ కార్పొరేటర్ చీరాల నర్సింహా తదితరులు పాల్గొన్నారు .

అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మీ

రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ తదితరులు

మలక్ పేట,జూలై 30, ప్రభాతవార్త: అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్ లోని సంజీవయ్య నగర్ లో నూతనంగా నిర్మించనున్న రోడ్డు నిర్మాణం పనులను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీలు, కాలనీలలో అంతర్గత రోడ్లకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయించడానికి, నూతన రోడ్లు నిర్మించడానికి కృషి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌర దేవేందర్, శంకర్, ప్రభాకర్, సంతోష్, పరుశురాం, భూషణం తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో భూ కబ్జాకు యత్నం...

-న్యాయం కోసం అలుపెరుగని పోరాటం

-అన్ని ఆధారాలున్నా ఆగని వేధింపులు

-అధికారులే రక్షణ కల్పించాలని వేడుకుంటున్న బాధితురాలు

నేరెడ్ మెట్, జులై 30,ప్రభాతవార్త : మల్కాజ్గిరి మండల రెవెన్యూ పరిధిలోని వినోభానగర్,సర్వే నెంబర్ 278లో గల ప్లాట్ నెంబర్ 12లోని తమ స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితురాలు ఎన్. కల్పన ఆరోపించారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఇక్కడే నివాసముంటున్నామని, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇంటి పన్ను రసీదులు, విద్యుత్ బిల్లులు వంటి అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. అయితే, కొందరు వ్యక్తులు ఈ స్థలం తమదేనంటూ తరచుగా వచ్చి గొడవకు దిగుతున్నారని, పనులను అడ్డుకుంటూ, భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇదే విధంగా వారు గొడవకు దిగగా, పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ కూడా నమోదైందని గుర్తు చేశారు. అయినప్పటికీ, వారి ఆగడాలు ఆగడం లేదని, బుధవారం కూడా పనులను అడ్డుకుని దౌర్జన్యానికి పాల్పడ్డారని వాపోయారు. ఈ స్థలంపై పుష్పగోయల్ కు తమకు మధ్య కోర్టులో కేసు విచారణలో ఉందనీ న్యాయస్థానం తమకే అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. మల్కాజిగిరి మున్సిపాలిటీలో తాను ఇంటి నెంబరు 3815/92/1 పై పన్నులు చెల్లిస్తున్నామన్నారు. తమకు సర్వ హక్కులున్న స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు కుట్ర పన్నుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఇంటి స్థలాన్ని దౌర్జన్యంగా లాక్కోవాలని చూస్తున్నారని, ఈ విషయంలో అధికారులు జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని ఆమె కోరుతున్నారు. ఏళ్ల తరబడి నివాసం.. పక్కాగా ఆధారాలు.. సర్వే

నెంబర్ 278, వినోభానగర్‌లోని ప్లాట్ నెంబర్ 12లో తాము ఏళ్లుగా నివాసం ఉంటున్నామని కల్పన తెలిపారు. ఈ స్థలానికి సంబంధించి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని, ఇంటి నెంబర్‌పై క్రమం తప్పకుండా పన్ను కూడా చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు. తమ నివాసానికి చట్టబద్ధతకు నిదర్శనంగా విద్యుత్ మీటర్ కూడా ఉందని, అన్ని రకాల పత్రాలు తమ వద్ద భద్రంగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అయితే, కొన్నాళ్లుగా కొందరు వ్యక్తులు ఈ స్థలం తమదేనంటూ గొడవకు దిగుతున్నారని కల్పన ఆరోపించారు. తమ స్థలంలో తాము నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటున్నారని, దౌర్జన్యానికి పాల్పడుతూ, భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆమె వాపోయారు. నకిలీ పత్రాలతో కుట్ర:కోర్టులో ఎదురుదె బ్బగతంలో నిందితులు నకిలీ పత్రాలు సృష్టించి స్థలాన్ని కాజేయడానికి ప్రయత్నించారని,అయితే కోర్టు వారి కేసును కొట్టివేసిందని కల్పన తెలిపారు. ఈ స్థలంపై హక్కుల కోసం జీవో నెంబర్ 59 ద్వారా దరఖాస్తు చేసుకున్నామని ఆమె పేర్కొన్నారు.కాగా గతంలో ఇక్కడి స్థలం తమదే నంటూ దౌర్జన్యం చేసి బెదిరింపులకు పాల్పడితే తామను పోలీస్ స్టేషన్ లో పిర్యా దు చేయగా క్రైం నెంబరు .544/2014 కేసు నమోదు చేశారన్నారు. ఇదిలా ఉండగా, ఈ స్థలం ప్రభుత్వానికి చెందినదంటూ తహసిల్దార్ కార్యాలయం బోర్డును ఏర్పాటు చేసిందని, దీనిపై తాము కోర్టును ఆశ్రయించగా, స్థలంలోకి అధికారులెవరూ ప్రవేశించవద్దని సీసీ 762/2025 నాట్ ఎంటర్ ఫెయిర్ ఆర్డర్ ఇచ్చారని కల్పన, మహేష్ లు వివరించారు. అన్ని ఆధారాలు తమకు అనుకూలంగా ఉన్నప్పటికీ, కబ్జాదారుల నుంచి వేధింపులు తప్పడం లేదని బాధితురాలు కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తమకు న్యాయం చేయాలని, కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించాలని ఆమె కోరుతున్నారు.ఇప్పటికైనా పోలీసు, రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి, కబ్జాదారుల ఆగడాలకు అడ్డుకట్ట వేసి, తనకు తగిన న్యాయం చేయాలని కల్పన వేడుకుంటున్నారు. మరి అధికారులు ఏలా స్పందిస్తారు , న్యాయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

వనస్థలిపురం. జూలై.30.ప్రభాతవార్త : రానున్న రోజుల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక అబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు. బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధి చైతన్య నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ పై నిర్మించిన మొదటి అంతస్తు ప్రారంభోత్సవం బుధవారం స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తో కలిసి చేశారు. అనంతరం ఎస్ కే డి నగర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మండపం ప్రారంభోత్సవం , వైదేహి నగర్ నార్త్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగాఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి వైదేహినగర్ నార్త్ కాలనీలో రోడ్ నెంబర్ 1లో చిన్నపిల్లల పార్కు, రోడ్ నెంబర్ 12 లో ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటు, సాయిబాబా గుడి రోడ్డులో సి సి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి నెలరోజుల్లో పూర్తి చేయించిన , ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు కార్యదర్శి బి రాజేందర్ రెడ్డి ల నేతృత్వంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని హస్తినాపురం చౌరస్తా నుండి బి.యన్.రెడ్డి సిగ్నల్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం కోసం బారాస ప్రభుత్వం హయాంలో ప్రతిపాదనలు పంపామని అన్నారు. మన బారాస ప్రభుత్వమే రాగానే మొదట ఫ్లైఓవర్ నిర్మించి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. వైదేహి నగర్ నార్త్ కాలనీ అభివృద్ధికి కావలసిన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తామని అన్నారు. 118 జీవో ద్వారా కన్వేయన్స్ డీడ్స్ ను చివరి ఇంటి యజమాని వరకు ఇప్పించే బాధ్యత నాదని వారు హామీ ఇచ్చారు. కాలనీ అధ్యక్షులు పోగుల

కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ,కార్పొరేటర్ లచ్చిరెడ్డి, కాలనీఅధ్యక్షులు జలంధర్ రెడ్డి

రాంబాబు మాట్లాడుతూ వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులకు, 118 జీవో ద్వారా కన్వేయన్స్ డీడ్స్ పొందిన ఓపెన్ ప్లాట్ యజమానులకు జిహెచ్ఎంసి ద్వారా ఇంటి పర్మిషన్ తీసుకొని వివిధ బ్యాంకుల ద్వారా వారు రుణాలు పొంది గృహప్రవేశాలు కూడా చేసుకోవడం జరిగిందన్నారు. జీవో ద్వారా లబ్ది పొందిన యజమానులు మార్ట్ గేజ్ లోనులుపొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య నగర్ కాలనీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనిల్ కుమార్ చౌదరి, బారాస సీనియర్ నాయకులు సుధాకర్ యాదవ్, లక్కరాజు ప్రశాంత్ , ముద్ద గోని సుమన్ గౌడ్ ,ముద్ద గోని సతీష్ గౌడ్ , హనుమంత రావు కాలనీ అసోసియేషన్ కార్య నిర్వాహక సభ్యులు రాజేందర్ రెడ్డి నాగ రాజు , రామనాథ్ రెడ్డి , అన్నం రాజు శ్రీనివాస్ , వెంకట్ రెడ్డి, ప్రసాద్ , కృష్ణ , ప్రభాకర్ , పాల్గొన్నారు.

బృందావన్ కాలనీలో అభివృద్ధి పనులు ప్రారంభం

సిసి రోడ్డును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

సైదాబాద్, జూలై 30 ప్రభాతవార్త: లింగోజిగూడ డివిజన్ బృందావన్ కాలనీ రోడ్డునెం. 10లో ఇటీవల నిర్మించిన సిసి రోడ్డును, కమ్యూనిటిహాల్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బృందావన్ కాలనీకి రూ.1.60 కోట్లు మంజూరు కావడం జరిగిందని, త్వరలోనే ఈ నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పార్కులతో మానసికోల్లాసం : కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

లాన్ ఏర్పాటు పనులు పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, జూలై 30 ప్రభాతవార్త: యాంత్రికమయమైన నగర జీవితంలో పార్కులు మనకు అహ్లాదాన్ని కలిగిస్తాయని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. ఎల్ఐసి కాలనీ వివేకానంద పార్కులో బ్యూటిఫికేషన్ పనులు పర్యవేక్షించిన అనంతరం కార్పొరేటర్ అరుణ మాట్లాడుతూ వివేకానందుడి విగ్రహం చుట్టూ లాన్‌ను ఏర్పాటు చేయాలని, పార్కులో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలను తీర్చిదిద్దాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అనురాధ, అరుంధతి, మధు కుమార్, శ్రీకాంత్, కార్తీక్, హార్టికల్చర్ మేనేజర్ కిరణ్ కుమార్, సూపర్‌వైజర్లు రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మక్బూల్ జానీ

బాధ్యతలు స్వీకరిస్తున్న మక్బుల్ జానీ

ఎల్.బి.నగర్, జూలై 30 ప్రభాతవార్త: నాగోల్ పోలీస్‌స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్గా మక్బూల్‌జానీ బాధ్యతలు చేపట్టారు. సైబర్‌క్రైమ్ పిఎస్‌లో బాధ్యతలు నిర్వహించిన మక్బూల్‌జానీ బదిలీపై నాగోల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ప్రస్తుతం నాగోల్‌లో విధులు నిర్వహిస్తున్న సూర్య నాయక్ ఈఓడబ్ల్యుకు బదిలీ అయ్యారు. కాగా మక్బుల్‌జానీ బుధవారం ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టారు.

చైతన్యపురి ఇన్స్పెక్టర్గా సైదులు...

చైతన్యపురి ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావు బదిలీ కాగా ఆయన స్థానంలో సైదులు వచ్చారు. డిసీఆర్‌బిలో విధులు నిర్వహిస్తున్న సైదులు చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కాగా వెంకటేశ్వరరావు మహేశ్వరం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, జూలై 30 ప్రభాతవార్త: కొత్తపేట డివిజన్ పరిధిలోని శివమ్మ నగర్‌లో నూతనంగా నిర్మించానున్న కమ్యూనిటీహాల్ భవనానికి కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. శివమ్మనగర్ కాలనీలో రూ.20లక్షల ఎంపీ నిధులతో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం చేపడుతున్నట్లు కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలిపారు. శివమ్మనగర్‌కాలనీ వాసులకు ఇబ్బందులు కలగకుండా పలు కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి కమ్యూనిటీ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి రాజీ లేకుండా పట్టిష్టమైన పునాదితో నిర్మాణం జరగాలని ఏఈ షరీఫ్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవినాయక్, వినోద్‌రావు, నందు, సూర్య, మోతిలాల్, జితేందర్, గణేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు రక్షణ చట్టాల గురించి తెలుసుకోవాలి : ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేష్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, జాగృతి కళాబృందం సభ్యులు తదితరులు

మలక్ పేట, జూలై 30, ప్రభాతవార్త: మహిళలు రక్షణ చట్టాల గురించి తెలుసుకోవాలని మలక్ పేట ఇన్స్పెక్టర్ పిడమర్తి నరేష్ పేర్కొన్నారు. సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ (సిడిఈడబ్ల్యూ) సైదాబాద్ ఉమెన్స్ సెఫ్టి ఆధ్వర్యంలో దిల్ షుక్ నగర్ అనిబీ సెంట్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిడిఈడబ్ల్యూ కేంద్రాలు మహిళలకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. మహిళా రక్షణ చట్టాల గురించి తెలియక పోవడంతో మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. అదేవిధంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ ద్వారా మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాల గురించి తెలియజేశారు. పోలీసు కళాబృందం సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి రక్షణ పొందడానికి మహిళా రక్షణ చట్టాల గురించి పాటల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్ రెడ్డి, కళాబృందం సభ్యులు షేక్ హుస్సేన్, చంద్రశేఖర్, పురుషోత్తం, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే అహ్మద్ బలాల

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల, చిత్రంలో కార్పొరేటర్ సలాం షహీద్ తదితరులు

మలక్ పేట ,జూలై 30, ప్రభాతవార్త: ఉచిత వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చావుని డివిజన్ లోని బాగే జహారాలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బలాల ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ కోసం వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చాముని డివిజన్ కార్పొరేటర్ సలాం షాహిద్ ,ఉప వైద్యాధికారి బ్రిజ్ ఉన్నిసా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి కాలనీవాసుల సన్మానం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

వనస్థలిపురం జూలై30, ప్రభాతవార్త : బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీ సాయిబాబా గుడి రోడ్డు సీ.సీ.రోడ్డు నిర్మాణనికి నిధులు మంజూరు చేయించి,రోడ్డు వేయించిన నేపథ్యంలో కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఎల్.బి.నగర్ శాసన సభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారిని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,సుమన్ గౌడ్,అనిల్ చౌదరి,సతీశ్ యాదవ్, సుధాకర్ యాదవ్,కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు మరియు కాలనీ కార్యవర్గ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

సవర్కర్ నగర్‌లో అభివృద్ధి పనులు పరిశీలన

రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, జులై 30 ప్రభాతవార్త : నాచారం డివిజన్ లో రూ.50 లక్షల రూపాయల వ్యయంలో సావర్కర్ నగర్ లో జరుగుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కార్పోరేటర్ బుధవారం శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. తొందరలోనే సావర్కర్ నగర్ లో ఉన్న ఇంకొక సమస్య అయినటువంటి మైనారిటీ గురుకుల పాఠశాల డ్రైనేజీ సమస్యను కూడా తొందరలోనే పరిష్కరిస్తామని కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ బీఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్,సంతోష్ గౌడ్,ఈశ్వర్‌గౌడ్, కాలనీ వాసులు రామ్ రెడ్డి, రమేష్, పోలీస్ శర్మ పాల్గొన్నారు.

మీర్‌పేట్ నూతన ఇన్స్పెక్టర్‌గా శంకర్‌కుమార్ నాయక్

మీర్‌పేట్‌లో కొత్త ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపడుతున్న శంకర్‌కుమార్ నాయక్

సరూర్‌నగర్, జూలై 30 ప్రభాతవార్త: మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్‌గా ఎ.శంకర్ కుమార్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన మీర్‌పేట్‌కు వచ్చారు. మహేశ్వరం ట్రాఫిక్ పిఎస్ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న ఆయనను మీర్‌పేట్‌కు ఎస్‌హెచ్‌ఓ బదిలీ చేస్తూ రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన అక్కడి నుండి రిలీవ్ అయ్యి మీర్‌పేట్‌లో ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. కీసర నాగరాజు సరూర్‌నగర్ డబ్ల్యూపిఎస్‌కు బదిలీ కాగా మీర్‌పేట్ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న కీసర నాగరాజు సరూర్‌నగర్ ఉమెన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ అయ్యారు. మీర్‌పేట్ కొత్త ఇన్స్పెక్టర్‌కు ఛార్జి ఇచ్చి రిలీవ్ అయిన ఆయన సరూర్‌నగర్ డబ్ల్యూపిఎస్‌లో ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టారు.

సామాజిక అంశాలు, సమస్యలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి : ఎస్ఐ శ్రీనివా